ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 07 మార్చి, 2025 | పేజీలు : 08

## విద్యుత్‌శాఖ పనితీరు భేష్!



వివరాలు మెయిన్‌లో...

### ఉపాధిహామీ కూలీల రక్షణకు

# అత్యధిక ప్రాధాన్యం

**కలెక్టర్ వెంకటేశ్ దోత్రే**



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వేసవికాలం దృష్ట్యా ఉపాధి హామీ పనుల్లో కూలీల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అధికారులను ఆదేశించారు. గురువారం ఆసిఫాబాద్ మండలం ఎల్లారం శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహించే ప్రదేశాలలో త్రాగు నీరు, ఒఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరూ హాజరవ్వాలని, కూలీలకు అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## భూ కబ్జాలు పట్టవా?



**ప్రజాపక్షం/హాసన్ పర్తి :** ఎల్లా పూర్ గ్రామంలోని సర్వే నం.316,246 చేపల కేంద్రాన్ని, అంగడి భూమిని కాపాడాలని గ్రామ ప్రజలు హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి రాథోడ్ రమేష్‌కు ఎల్లా పూర్ గ్రామస్తులు వినతి పత్రాన్ని ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్‌లోని సర్వే నంబర్ 316లో గల అంగడి 4ఎకరాల 15 గుంటల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జాచేసి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని వర్ధన్నపేటనియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్‌కు తెలిపామన్నారు. అంగడి భూములో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. సర్వేనెంబర్ 246 లో గల 12 ఎకరాల 13 గుంటల ( చేపల ఉత్పత్తి కేంద్రంలో గల కలగిరి బంగళ,గోదాం వీటికి సంబంధించిన హౌస్‌లు భూ అక్రమ దారులుపహానిలలో గ్రామపంచాయతీ చేపల పారం అని రికార్డుల్లో ఉండగా (పహాని) సంబంధించిన శిలాఫలకాన్ని దస్తావేజులు లేకుండా ఉన్నటువంటి భూ కబ్జాదారులు ఈ భవనాలను (కూల్చివేసి) నేలమట్టం చేశారని తెలిపారు.భవనాలుకూల్చిన వారిపై,వారిని ప్రోత్సహించిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు, కలెక్టర్ ఈ భూములు కబ్జాకు గురి కాకుండా చూడాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేసినా పట్టించుకోకుండా నాలా పర్మిషన్ ఇచ్చారని, ఆ పర్మిషన్ను వెంటనే రద్దు చేసి బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. 1973లో కేంద్ర మంత్రి సి సుబ్రహ్మణ్యం చేపల కేంద్రాన్ని ప్రారంభించారని, ఇట్టి విషయాలను చాలాసార్లు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.అక్రమార్కులపై చర్యలు తీసుకోలేదని హనుమకొండ జిల్లా రెవేన్యూ అధికారి రాథోడ్ రమేష్‌కు తెలిపారు.భూములను ఆక్రమించుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందచేశారు. సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, నేదునూరి సునీల్,రేణుకుంట్లదుర్గాప్రసాద్‌మాదిగ, దోమల శ్రీనివాస్, ఎర్ర .నాగరాజు, భాషబోయిన కుమార్ యాదవ్, గోపన బోయిన, రవీందర్ వాల్మీకి, ఎండి షేక్ బాబ్, వెలిసాజు బుచ్చి రాములు,మద్దెల తిరుపతి పాల్గొన్నారు.

## మాకు న్యాయం కావాలి..




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తన కొడుకు చావుకు కారకులను న్యాయ విచారణ చేసి శిక్షించాలని తల్లిదండ్రులు గురువారం ముఖ్యమంత్రి వద్దకు పాదయాత్రగా బయలుదేరారు. వారిని ములుకనూరు, వంగర పోలీసులు అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఆషాడపు దశరథం కొడుకు రాజేష్ 2018లో అదే గ్రామంలో ఓ పెళ్లి బారత్‌లో డ్యాన్స్ చేస్తూ మృతిచెందాడు. తన కొడుకు విష ప్రయోగంతో చనిపోయాడని, న్యాయం చేయాలని అప్పటి నుంచి పోలీసుల చుట్టూ తిరుగుతున్నాడు. గత కొన్ని నెలలుగా దశరథం దంపతులు వంగర పోలీస్‌స్టేషన్ ఎదుట ప్లెక్సీతో నిరసన దీక్ష చేస్తున్నారు. కాగా గురువారం 'న్యాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి' వద్దకు అని బ్యానరుతో హైదరబాద్ బయలు దేరారు. మండలంలోని రాంనగర్ వద్దకు వెళ్లాగానే ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ముల్కనూర్, వంగర ఎస్‌ఐలు సాయిబాబు, దివ్య వారిని అడ్డుకొని వంగర పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ నుండి బైండోవర్ చేసేందుకు తహసీల్దార్ ఆఫీస్‌కు తరలించగా మరోసారి పాదయాత్ర చేస్తూ వెళ్లనని అతను లిఖిత పూర్వకంగా రాసిచ్చాడు.

## రామప్పగుడి నిర్మాణం అద్భుతం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక కట్టడాలను చూసేందుకు తరలివెళ్లారు. విజ్ఞాన విహార యాత్రలో భాగంగా రామప్ప, వేయిస్తంబాల గుడి, నీట్, భద్రకాళీ దేవాలయం, ముల్కనూరు మహిళా పాల ఉత్పత్తి కేంద్రాలను విద్యార్థులు సందర్శించారు. ఆ పాఠశాల హెచ్‌ఎం శోభారాణి మాట్లాడుతూ చారిత్రక కట్టడాలను చూపించేందుకు విద్యార్థులను తీసుకువచ్చామన్నారు. చారిత్రక కట్టడాలు అద్భుతంగా ఉంటాయన్నారు. వారివెంట ఉపాధ్యాయులు రమేష్, అశోక్ కుమార్, వెంకటయ్య, బలరాం, మధు, జత్రుత, అన్నపూర్ణ, శోభ, సుమతి, మొహర్‌నిషా, బేగం, మాలతీ పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఎల్‌ఆర్‌ఎస్ ఉన్న స్థలాలకే ప్రభుత్వ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎల్‌ఆర్‌ఎస్‌పై అవగాహన కల్పించేందుకు సంబంధిత అధికారులతో మున్సిపల్ ప్రత్యేక అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ రియల్ ఎస్టేటర్లకు, భూ విక్రయదారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31లోగా ఎల్‌ఆర్‌ఎస్‌కు రుసుం చెల్లించిన వారికే 25శాతం తగ్గించడం జరుగుతుందని, ఎల్‌ఆర్‌ఎస్ సమాచారం అందించేందుకు ఎస్‌ఎంఎస్‌లు పంపిస్తున్నామని హెల్ప్ డెస్క్‌లను వినియోగించుకోవాలన్నారు. సంబంధిత రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్చి 31లోగా ఈ సేవలను పొందవచ్చన్నారు. మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌లు పెట్టామని, సందేహాల నివృత్తికి జిల్లా కలెక్టరేట్‌లో సహాయక కేంద్రం నెంబర్ 99481 87334, జనగామ పురపాలక సహాయ కేంద్రం నెంబర్ 89782 07205లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీవో గోపిరాం, డీటీసీపీవో వీరస్వామి, జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ కమిషనర్లు వెంటేశ్వర్లు, రవీందర్, సబ్ రిజిస్ట్రార్లు, తహశిల్దార్లు, రియల్ ఎస్టేటర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ




ప్రజాపక్షం/హసన్‌పర్తి: మహిళా సాధికారతను పెంపొందించడానికి, వారిలోని ఉత్సాహాన్ని ప్రోత్సహించడానికి రోటరీ క్లబ్ హన్మకొండ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని మడిపల్లి గ్రామంలోని మహిళలకు బీజీఆర్ సంస్థ, బాల కోటిరెడ్డి, అంచూరి విజయ్‌కుమార్ సహకారంతో గురువారం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శారు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగే విధంగా తమ కాళ్లపై తాము నిలబడి తమ శక్తిని చాటి గర్వించే విధంగా ఈ అవకాశాన్ని మీరంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్‌రావు, కోశాధికారి అంచూరి విజయ్‌కుమార్, సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ గంగోజుల నరేశ్, క్లబ్ సభ్యులు బేతి రవీందర్‌రెడ్డి, గోలి రవికుమార్, వంగ రాజిరెడ్డి, సందశాని నరేశ్, నోముల ప్రసాద్, మాదాల సతీష్‌కుమార్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంఎల్‌ఏ

ప్రజాపక్షం/ఖానాపూర్: మండలంలోని యాపచెట్టు తండా గ్రామ పంచాయతీ పరిధి రేవతండ గ్రామ నాయకులు బానోతు బాలాజీ తారమ్మల కుమార్తె పూజ హస్సేన్ల వివాహానికి నర్సంపేట మాజీ ఎంఎల్‌ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. SSఆయన వెంట మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరమణ, మాజీ జడ్పిటిసి బాలు నాయక్, మాజీ తాజా సర్పంచ్ భూక్య పద్మావతి, వెంకన్న, మాజీ ఒడిసిఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, బానోత్ బిక్షపతి, తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది

ప్రజాపక్షం/దుగ్గొండి: బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి సోదరుని కూతురు వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరైన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది: డిసిపి



ప్రజాపక్షం/జనగామటౌన్: ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఏక్‌మినార్ మక్కా మసీద్ యందు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందుని మసీద్ ప్రెసిడెంట్ మహ్మద్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా ఈ కార్యక్రమంలో డీసీపీ రాజ మహేంద్రనాయక్, ఏసీపీ నితిన్ చేతన్, సీఐ దామోదర్ రెడ్డి, ఎస్ఐ రాకేష్, ఇతర ముస్లింలు హాజరవడం జరిగింది.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ భారతదేశంలో హిందూ, ముస్లింలు కలిసిమెలిసి గంగా జమున తహజీత్‌లాగా కలిసిపోయారని మతసామరస్యాన్ని కలిగి ఉంటారని, దేశ సమైక్యతను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అప్పుడే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంకుశావలి, తహసీన్, ఖలీల్, అహ్మద్ షరీఫ్, కలీముద్దీన్, ముజ్జు, ఆసీఫ్, అజీమ్, అలీం, గాలిబ్, మొహియుద్దీన్, సలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న నష్టపోయిన రైతులకు నష్టపరిహారం

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : జిల్లాలో మొక్కజొన్న నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తాం. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ములుగు జిల్లాలో మొక్కజొన్న విత్తనోత్పత్తికి సంబంధించి నష్టపోయినటువంటి రైతుల యొక్క క్షేత్ర పరిశీలన చేసి వ్యవసాయ శాఖ తరపున నష్టపోయిన రైతుల జాబితా తయారు చేసి సంబంధిత గ్రామ పంచాయతీలలో ఎమ్మార్వో ఆఫీస్ లో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈ రోజు నుండి వారం రోజులపాటు ప్రదర్శించటం జరుగుతుంది. జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకొచ్చినట్లు అయితే అదేవిధంగా ఎవరైనా అర్హులు ఈ జాబితాలో పొందుపరచలేకపోతే అట్టి రైతులు మీ సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర మీ యొక్క వివరములు ఇచ్చినచో వారి వివరాలు కూడా ఈ జాబితాలో పొందుపరిచి వారికి నష్టపరిహారం ఇప్పుటకు జిల్లా కలెక్టర్ సంబంధిత విత్తన కంపెనీ యొక్క యాజమాన్యంతో మాట్లాడి నష్టపోయిన టువంటి రైతులకి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది. కావున రైతు సోదరులందరూ వేయించుకోవాలి.

# రోడ్డును తొలగించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



ప్రజాపక్షం/టేకుమట్ల: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలం కలికోటపల్లె పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేదు గ్రామాల మధ్యలో ఉన్న మానేరు వాగులో ఉన్న మట్టి రోడ్ ను తొలగించిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. మానేరులో తొలగించిన మట్టి రోడ్డును గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానేరు వాగులో కొంతమంది వ్యక్తులు అక్రమంగా రోడ్ నిర్మాణం చేసి టోల్ టాక్స్ వసూలు చేస్తున్న విషయం గురించి గత కొన్ని రోజులుగా వివిధ పత్రికల్లో వార్తకథనాలు వచ్చిన నేపథ్యంలో స్పందించిన అధికారులు టోల్ టాక్స్ వసూలు చేయకుండా చర్యలు తీసుకోగా, సంబంధిత వ్యక్తులు కక్ష పూరిత చర్యల్లో భాగంగా మట్టి రోడ్ ను జేసీబీ ల సహాయంతో ధ్వంసం చేయడం దారుణం అని, రోడ్ ధ్వంసం చేయడం మూలంగా ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అనుమతి లేకుండా, వ్యక్తిగత స్వలాభం కోసం రోడ్ నిర్మాణం చేసి అక్రమంగా డబ్బులు వసూల్ చేసిందే కాకుండా, చట్టపరంగా అధికారులు టోల్ టాక్స్ వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటే రోడ్ ధ్వంసం చేయడం హేయమైన చర్య అని ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా రోడ్ ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు స్పందించి మళ్ళీ రోడ్ నిర్మాణం చేసి ప్రయాణికుల బాధలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# శివభక్త మార్కండేయ దేవాలయంలో శాంతి కల్యాణం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని శివనగర్ శ్రీశివ భక్త మార్కండేయ దేవాలయంలో చండీ హోమం శివపార్వతుల శాంతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. గురువారం శివ భక్త మార్కండేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుంచి గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం మండల పూజ, రుద్రాభిషేకం, గణపతి నవగ్రహ రుద్రహవనం ఆలయ పూజారులు ముదిగొండ అభిషేక్ ముక్కు కృష్ణ వేదమంత్రోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. మహా శివుడికి పూజలు, అభిషేకాలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు హాజరై పరమ శివుడి అభిషేకాన్ని, శాంతి కల్యాణాన్ని కన్నులారా వీక్షించారు. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వద్నాల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మాచర్ల వెంకటేశ్వర్లు, కన్వీనర్ వద్నాల సదానందం, నరేందర్, పాశికంటి రాజేంద్రప్రసాద్, జగదీశ్వర్, రాజేశ్వర్‌రావు, సారంగపాణి, చంద్రమౌళి, భాస్కర్, రవికుమార్, బిక్షపతి, రాజేశ్వర్‌రావు, మధు, శ్రీనివాస్, డాక్టర్ దశరథం, డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల సమానత్వం కోసం పోరాటాలు చేయాలి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : స్త్రీలు సమానత్వం కోసం, దాడులు అత్యాచారాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం స్ఫూర్తితో పోరాటాలు చేయాలని అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కురెందుల సమ్మక్క పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాల యంలో సరిత అధ్యక్షతన మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రామిక మహిళా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మక్క హాజరై మాట్లాడుతూ, 115 సంవత్సరాల క్రితం శ్రామిక మహిళా కార్మిక వర్గం పోరాడి తమ హక్కుల సాధించుకున్న రోజు అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం పోరాట దినం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పేరుతో విందులు, వినోదాలు, కేక్ కటింగ్ లు చేసి మహిళలు జరుపుకునే పరిస్థితినీ మనం చూస్తున్నాం. ఆనాటి శ్రామిక మహిళలు సాగించిన పోరాటస్ఫూర్తితో ఆర్థిక, సామాజిక, రాజకీయ హక్కులకై, సమాన పనికి సమాన వేతనంకై చైతన్యంతో మహిళలు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, రమ, నిర్మల, కవిత, నసీమా, సమ్మక్క, రోజారాణి, లక్ష్మి, శ్రీకల, శారద దేవి, సీతా రత్నం, నాగమణి అమృత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వన్నాలకు నాగుర్ల పరామర్శ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములుకు ఇటీవల సతీ వియోగం కలిగింది.కాగా తెలంగాణ రైతు రుణ విమోచన కమీషన్ పూర్వ చేర్మన్, ఫెర్టిలైజర్స్,ఫెస్టిసైడ్స్ మరియు సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్ రావు గురువారం పరామర్శించారు. వన్నాల విజయలక్ష్మి మరణం గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివంగత వన్నాల విజయలక్ష్మి మరణం తీరని లోటని నాగుర్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆమె మృతి పట్ల నాగుర్ల సంతాపం వ్యక్తం చేశారు.వన్నాల శ్రీరాములు అతని కుమారులు డాక్టర్ వన్నాల వెంకట రమణ,వన్నాల అరవింద్ కుమార్,వన్నాల రాకేష్ కన్నాలకు మనోధైర్యం అందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత,ఆరెక్షత్రీయ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు జెండా రాజేష్,వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాపక్షం/పరకాల : వరంగల్,ఖమ్మం,నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీగా ఎన్నకైన పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డిని నడికూడ మండల పిఆర్టీయూ శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్,మెపా సభ్యులు తాళ్ళ రవి ముదిరాజ్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని బహుజన్ సమాజ్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ తెలిపారు. మండల అధ్యక్షునిగా బుర్రి కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా రేణిగుంట్ల సునీల్ ను నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్, బుర్రి కుమార స్వామి, రేణి కుంట్ల సునీల్ కు బహుజన్ సమాజ్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి కమిటీని నియమించారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు రాజ్యాధికారం వైపు పయనించాలని, రాజ్యాధికారం అందిన రోజే నిజమైన పాలకులు అవుతామని, అగ్రవర్ణ కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. నూతనంగా నిమించిన కుమారస్వామి మాట్లాడుతూ నాపై నమ్మకం తో పార్టీలోకి ఆహ్వానించి నాకు బాధ్యతలు అప్పగించిన పొన్నం బిక్షపతి గౌడ్, ఓంకార్, వేల్పు గొండ మహేందర్ లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

# బిజెపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు

ప్రజాపక్షం/మహదేవపూర్: మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద బిజెపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గురువారం ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు.అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్,ఆదిలాబాద్,మెదక్,నిజామాబాద్,కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చిన్నమైల్ అంజి రెడ్డి,మల్కా కొమురయ్యలు ఘన విజయం సాధించడం ప్రధాని మోదీ నాయకత్వం పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోందని అన్నారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలతో పాటు,రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ సందర్భంగా విద్యావంతులు,ఉపాధ్యాయులకు,బిజెపి అభ్యర్థులు గెలుపొందడంలో ప్రధాన భూమిక నిర్వహించిన నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ,నాయకులు ఐలయ్య యాదవ్,అడప లచ్చయ్య,సాగర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**బిఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**ప్రజాపక్షం/నర్సంపేట :** ట్రాలీ ఆటో బోల్తా పడడంతో 35మంది కూలీలకు తీవ్రగాయాలు కాగా, ఒకరు అక్కడికక్కడే మృతిచెందారని, మృతుడి కుటుంబానికి ప్రభుత్వమే రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గాయపడిన కూలీలకు కార్పోరేట్ వైద్యంతోపాటు రూ. 10లక్షల ఆర్థిక సహాయం అందించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట జీడిగడ్డ తండాకి చెందిన మిర్చి పంట ఏరే వ్యవసాయ కూలీలు నర్సంపేట మండలానికి వస్తుండగా కోనాపురం గ్రామశివారులో ట్రాలీఆటో వాహనం బోల్తా పడి భూక్యా సుఖ్య (58) అనే వ్యవ సాయ కూలీ మరణించారు. మరో ముగ్గురు కూలీలు పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎం కి తరలించారని, వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న కూలీల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోని ఎంజీఎం సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి వారికి తక్షణం వైద్యసాయం అందించాలని కోరినట్లు తెలిపారు. మిగత కూలీలు కాళ్ళు, చేతులు విరిగి , వివిధ గాయాలతో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగ వారిని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ట్రాలీ బోల్తా పడడంతో అక్కడికక్కడే మృతిచెందిన కూలీ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోని రూ. 25లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. గత మూడున్నర సంవత్సరాల క్రితంకేసీఆర్ ప్రభుత్వము ఉన్నపుడు నర్సంపేట ప్రాంత వైద్య, సహకారం కొరకు కార్పొరేట్ వైద్యం అందిచాలనే లక్ష్యంతో మెడికల్ కళాశాల, అతి పెద్ద దవాఖాన అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందన్నారు. ఇవాళ మార్పులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆసుపత్రుల్లో వైద్యులందరూ ఉన్న ఎలాంటి ఉపయోగాలు లేకుండా ఉందన్నారు. ఇలాంటి పెద్ద ఘటనలు జరిగినపుడు , ఇంత పెద్ద వ్యవస్థను ఉండి కూడా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం అందించలేకపోతోందన్నారు. కబ్జాలు, కాంట్రాక్టుల పైన ఉన్న శ్రద్ధ, పేద ప్రజలకు వైద్యం అందించడంలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. లక్షల మందికి వైద్య సాయాన్ని అందించే అతిపెద్ద మెడికల్ వ్యవస్థను పట్టించుకోకపోవడం, ఎలాంటి సమీక్షలు జరపకపోవడంతో ప్రజలు ఆరోగ్య సేవలకు దూరమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ పార్టీ బాధ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలు ప్రారంభం



**ప్రజాపక్షం/దుగ్గొండి:** మండలంలోని మందపల్లి గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఐరిక్స్ బ్యాంకు మిత్ర రౌతు సౌందర్య సెంటర్‌లో గురురవారం టీజీబీ మేనేజర్ మోహన్‌రాజ్ ఆధ్వర్యంలో ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు నూతన బ్యాంకు పాస్‌బుక్ ప్రింటర్‌ను ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ బ్యాంకు సేవల పట్ల అవగాహనతో ఉండాలన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ సీఎస్‌పీ సెంటర్‌లో తప్పనిసరిగా సైబర్ క్రైమ్ నంబర్లు, పోలీసు శాఖ నంబర్లను ఖాతాదారులకు తెలిసేలా ఏర్పాటుచేయాలన్నారు. ఐరెక్స్ ఛానల్ మేనేజర్ కొర్ర నరసింహ, వీవో అధ్యక్షురాలు మేదరి పద్మ, వీఓఏ అంబరగొండ మధురభాయ్, మహిళా సంఘాల బుక్ కీపర్ లింగాల సుమలత, బ్యాంకు మిత్రలు రౌతు సౌందర్య, బొమ్మగాని మమత, గంజి అనురాధ, జీపీ కారోబార్ వాడికారి బాబురావు, అంబరగొండ గోవర్ధన్, మేదరి సురేష్, లింగాల బుచ్చయ్య, మేదరి వీరమల్లు, వరికల బాబురావు, బ్యాంకు సిబ్బంది చలుపూరి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు అండగా జంగా

**ప్రజాపక్షం/కాజీపేట :** బట్టుపల్లికి చెందిన అశ్విత్‌కు కృత్రిమ కాలు శస్త్ర చికిత్సకు జంగా రాఘవ రెడ్డి గురువారం రూ. 50 వేలు ఆర్థికసాయం అందచేశారు. వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలం 44వ డివిజన్ బట్టుపల్లికి చెందిన వల్లాల రత్నాకర్ కుమారుడు అశ్విత్‌కు కృత్రిమ కాలు కోసం తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి కృత్రిక కాలు అమర్చడం కోసం రూ. 50 వేలు ఆఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా అశ్విత్ తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ బిడ్డకు ఆపన్న హస్తం అందచేసి ఆదుకొని మా కుటుంబానికి అండగా నిలిచిన జంగా సుజాత రాఘవరెడ్డి దంపతులకు రుణపడి ఉంటామన్నారు. మాజీ కార్పోరేటర్ తొట్ల రాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలున్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/మంగపేట :** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని తిమ్మాపూర్‌కి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కొమురం సారయ్య తమ్ముడు కుమారుడు డాక్టర్ కొమరం మహేందర్ మధులిక వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి అయోరి యాణయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మండల బీసీసెల్ అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య ఉన్నారు.

## దేశరాజుపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/ కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద తీసుకున్న కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలువురి లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా గ్రామస్థులందరూ సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబుకి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేసుకోని సంతోషంగా జీవించాలని చైర్మన్ ఝాన్సీ రాణి లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, శంభునిపల్లి మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, దేశరాజుపల్లి మాజీ ఉప సర్పంచ్ మిట్టపల్లి సుభాష్, గ్రామశాఖ అధ్యక్షులు సముద్రాల రమేష్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్ గౌడ్, కిన్నెర కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నాయకులు విష్ణుదాస్ వంశీధర్ రావు, నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య, ఇస్తారి, ఇజిగిరి దేవేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధర్మల శ్రీకాంత్, ఆసిఫ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి చేసే అవకాశం దక్కడం అదృష్టం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** నా చిన్నతనం నుండి, చదువుకున్న పాఠశాలలో ఓనమాలు నేర్చుకొని, నా యొక్క పాఠశాలకు అభివృద్ధి చేశా అవకాశం దక్కిందని, ఈ అవకాశం ఎవరికీ రాదని విలువైన అవకాశం నాకెంతో గర్వకారణం, ఆర్ 9 అధినేత ప్యాట రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని, ప్రాథమిక పాఠశాలలో, రవి సొంత ఖర్చులతో వంటగది నిర్మాణం చేయించి, వారి యొక్క, బిక్షపతి పద్మ తల్లి దండ్రుల చేతు మీదుగా, గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమానికి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మార్త సభ అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి పాల్గొని మాట్లాడుతూ, మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి విలువ ఇచ్చినప్పుడు, మనకు మంచి గుర్తింపు వస్తుందని, వారు గుర్తు చేశారు. మనం చదువుకున్నటువంటి పాఠశాలకు, మంచి పనులు చేసినప్పుడే, సమాజానికి మంచి గుర్తింపు వస్తుందని, భావితరాలకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. గామస్తుల సహకారంతో, ఎన్నో అభివృద్ధి పనులకు సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మల్లికార్జున్, పేరెంట్ కమిటీ చైర్మన్ ప్యాట సరిత, మాజీ ఎంపీటీసీ భిక్షపతి, నేలపోగుల మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ మెంబర్ శ్రీలతరెడ్డి,మాజీసర్పంచ్‌కేమిడి సాయి మల్లయ్య బండ్లగూడెం మాజీసర్పంచ్‌కాటమ్ విజయ్ కుమార్, నల్ల నర్సయ్య, పూర్వవిద్యార్థులఐక్యవేదిక కన్వీనర్ చెన్నూరు మల్లేశం, ఎంఆర్‌పిఎస్ నాయకులు రాగళ్ల ఉపేందర్, ఆర్‌పిటీవీ చైర్మన్ ప్యాట రాజు, మధు పూర్వ విద్యార్థుల ఐక్యవేదిక ప్రతినిధులు ఏదునూరి వీరన్న, కుంటి రామచందర్, ఎదునూరి నాగరాజు, బోయిని రమేష్,సంజీవ,కార్తీక్, యాకన్న, వసంత్, శేఖర్, మధు, నాగరాజు, ఆనంద్, రమేష్, సత్యనారాయణఉన్నారు.

## 8న 'నేను మరణిస్తూనే ఉన్నాను' పుస్తకావిష్కరణ సభ

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** కవి, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ కవితా సంపుటి నేను మరణిస్తూనే ఉన్నాను ఆవిష్కరణ సభ 8న శనివారం ఉదయం 10.30గంటలకు కాకతీయ విశ్వవిద్యాయం, హన్మకొండలోని కామర్స్ అండ్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్ నిర్వహించబడుతుంది. తెలంగాణ రచయితల సంఘం వరంగల్ ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు అధ్యక్షత కవి పొట్లపల్లి శ్రీనివాస రావు వహిస్తారు. ముఖ్యఅతిథిగా కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డాక్టర్ నందిని సిదారెడ్డి, ఆవిష్కర్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ సి. కాశీం పాల్గొంటారు. గౌరవ అతిధులుగా కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వర శంకరం, కవి, విమర్శకులు డాక్టర్ బన్న అయిలయ్య, కవి, కథకురాలు, కార్టూనిస్టు నెల్లుట్ల రమాదేవి హాజరవుతారు. కవి, విమర్శకులు పుప్పాల శ్రీరామ్ పుస్తక సమీక్ష చేస్తారు. ఫణీమాధవి కన్నోజు, తగుళ్ళ గోపాల్, మెట్టా నాగేశ్వరావు, బండారి రాజుకుమార్ ఆత్మీయ వాక్యాలు అందించే ఈ కార్యక్రమానికి గట్టు రాధిక, కార్తిక రాజు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కవులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మేధావులు భాగస్వాములు కావాలని తెలంగాణ రచయితల సంఘం ఒక ప్రకటనలో కోరింది.

## బాధితురాలికి మొబైల్‌ఫోన్ అందజేత

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద ఓ మహిళ గురువారం తన మొబైల్ పోగొట్టుకుంది. కాగా అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డుకి సెల్‌ఫోన్ దొరకడంతో ట్రాఫిక్ సీఐకి సమాచారం అందచేశారు. అనంతరం బాధితురాలి ఆచూకీ తెలుసుకొని హోంగార్డు మహ్మద్ దఫీ ఆ మొబైల్ ఫోన్‌ను అందించారు. హోంగార్డు మహ్మద్ రఫీని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ అభినందించారు.

## వేం నరేందర్‌రెడ్డిని కలిసిన నిరుద్యోగులు

**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ మండలం కు చెందిన ఓ దినపత్రిక రిపోర్టర్, సేరి కల్చర్ నిరుద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పొనకంటి రమేష్, ఉపాధ్యక్షులు బండి సందీప్‌లు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ శాసనసభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఒక వినతి పత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల నుండి సెరికల్చర్‌కు సంబంధించి ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా నియమించలేదని, ఇలాంటి శాఖ పట్టు పరిశ్రమ శాఖ రాష్ట్రంలో ఉండడం ఒక్కటేనని, మన రాష్ట్రంలోని నేలలు పట్టు (మలబార్) పంటలు పెంచడానికి అనుకూలంగా ఉన్నాయని, గతంలో 12 వేల ఎకరాల్లో సాగు చేసేవారని ప్రస్తుతం 20 ఎ కరాలు చేస్తున్నారని, పట్టు రైతులకు సరైన సూచనలు సలహాలు ఇచ్చే రాష్ట్రంలో ఒక అధికారికూడా లేకపోవడందురదృష్టకరమని వారు తెలిపారు. పట్టుపంట రైతుల జీవనోపాధికి అనుకూలంగా ఉన్న ప్రదేశం మనదని, ప్రభుత్వానికి పట్టు పరి శ్రమ, రైతులకు ప్రోత్సహించే సిబ్బంది లేరని సిబ్బంది నియమకానికి సహకరించాలని వారు కోరారు. కాకతీయ యూనివర్సిటీ పీజీ డిప్లొమా సెరికల్చర్ విద్యార్థులు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిశారు. సేరికల్చర్ నిరుద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొనకంటి రమేష్, ఉపాధ్యక్షులు బండి సందీప్, కార్యదర్శి పప్పు సుమన్‌లు, ఇంటర్ ఒకేషనల్ సెరికల్చర్, బిఎస్సి సెరికల్చర్, ఆఫ్టర్ డిగ్రీ పీజీ డిప్లొమా సెరికల్చర్ చదివి, చాఖి రేరింగ్, లెట్ యేజ్ వార్మ్ రేరింగ్, ప్రత్యేకమైన రీలింగ్ నైపుణ్య పొందిన విద్యార్థులు ఉన్నారన్నారు. వేం నరేందర్ రెడ్డి కలిసిన వారిలో తూముల విజయ్, ఎదుల రాజశేఖర్, వనం భరత్ తదితరులు ఉన్నారు.



## మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/గీసుకొండ:** అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో ధర్మారంలో బీజేపీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో మహిళా సాధికారత కోసం ప్రధాన మోడీ పెద్దపీట వేస్తున్నారన్నారు. అందుకు నిదర్శనంగా దేశ రాజధానిలో రేఖా గుప్తాను సీఎంగా బీజేపీ ఎంపిక చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గందె ల్పన, కూరపాటి రాధిక, డాక్టర్ రాధిక, మల్లారెడ్డి, తక్కళ్లపల్లి శ్రీదేవి, మంజులా రెడ్డి, కృష్ణవేణి, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారి కల్యాణి, బీజేపీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల విజయోత్సవం



**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భాజాపా రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి ఆదేశాలతో బిజెపి వేలేరు మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ ఆద్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల విజయోత్సవం సంధర్భంగా బాణాసంచాకాల్చి,స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈసంధర్భంగా రాజుయాదవ్ మాట్లాడుతూ ఇటీవలే జరిగిన కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ ఉమ్మడి జిల్లాలలో జరిగిన పట్టభద్రులు,టీచర్స్ ఎంఎల్‌సీ ఎన్నికలలో రెండింటిని గెలిచిన సంధర్భంగా విజయోత్సవాలు జరుకోవడం జరుగుతోందని అన్నారు.వరంగల్‌కు ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయడమేకాకుండా 15 ఫైనాన్స్ ద్వారా రాష్ట్రంలోనే కాకుండా వేలేరు మండలంలో కూడా అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతున్న నేపధ్యంలో రాబోయే రోజులల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామగ్రామాన బిజెపి ఘనవిజయం సాధిస్తోందని అన్నారు.కార్యక్రమంలో బిజెపి శ్రేణులు కిరణ్‌మోడి,కీర్తి సురేష్,రుద్రోజు కిరణ్,ఎనుముల దామోదర్‌రెడ్డి,లోనె శివాజి, కొమ్మరాజుల నాగరాజు, మండల రాజు, తూముల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి సహాయం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన రాచకొండ సత్తయ్య ఇటీవల తాటిచెట్టుపై నుండి కాలుజారి పడి గాయాలపాలయ్యాడు. ఆయనను మాజీ ఎంపీటీసీ ఎండీ జాకీర్‌తో సహాయ 64 మంది గ్రామస్థులు కలిసి పరామర్శించి ఆయనకు రూ.42,501 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అన్ని విధాల కాపాడుకుంటామని అన్నారు.

# కడియంకు రాజకీయ సమాధి తప్పదు

**ప్రజాపక్షం/ధర్మసాగర్:** స్టేషన్ ఘనపూర్‌లో కడియంకు రాజకీయ సమాధి తప్పదు అని బిఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న సిఐ ప్రవీన్‌కుమార్,ఎస్ఐ జానిపాషాలపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఎంఎల్ఎ తాటికోండ రాజయ్య అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యలయములో గురువారం ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.స్టేషన్ ఘనపూర్ నియోజీక వర్గములో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని నమ్ముకున్న ప్రజలను మోసం చేసినవ్యక్తి కడియం శ్రీహరి అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్న సమయంలోనే ప్రభుత్వ దావకాన మంజూరు కావటం జరిగిందని అన్నారు.800కోట్లు రూపాయల నిధులు నియోజికవర్గంకు తీసుకవచ్చి అబివృద్ధి చేయటం జరుగుతుందని కడియం చేప్పటం అబద్ధమని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలోనే అబివృద్ధి పనులు జరిగయని అన్నారు.కడియంకు దమ్ము ధైర్యం ఉంటే రాజీనామ చేసి ఎన్నికల్లో గెలవలని డిమాండ్ చేశారు.ధర్మసాగర్ మండలములోని జానికిపురం గ్రామానికి కురుసపల్లి రమేష్ బిఆర్ఎస్‌మండల ఉపధ్యక్షులు కడియంకు వ్యతిరేకంగా పోస్ట్ పేట్టాడని ఎంఎల్ఎ అనుచేరులు పోలిస్ స్టేషన్‌లో కేసు పేట్టగా కడియం శ్రీహరి ధర్మసాగర్ సిఐ ప్రవీన్‌కుమార్,ఎస్ఐ జానిపాషా ఎంఎల్‌యకు వ్యతిరేకంగా పోస్టు పెడుతవటు గ్రామములో ప్లెక్సీలు కడతావా అంటూ బూతు మాటలు తిడుతూ సిఐ ప్రవీన్ కుమార్ ఎస్ఐ జానిపాషా కోట్టడం సరిఅయినది కాదని అన్నారు.ఇట్టి సంఘటనపై విచారణ చేసి సిఐ,ఎస్ఐపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవలని ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈకార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు కర్ర సోమిరేడ్డి,బోడ్డు ప్రభుదాసు,మాజీ జెడ్పిటిసి కిర్తీ వేంకటేశ్వర్లు,లాల్ మహ్మద్,శోభ పాల్గోన్నారు.

## అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**ప్రజాపక్షం/గీసుకొండ:** అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందచేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు ఇళ్లులేని పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందచేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గీసుకొండ మండలంలోని కోనాయిమాకుల గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. హౌసింగ్ డీఈ జ్ఞానేశ్వర్, ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దారు ఎండీ రియాజుద్దీన్, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్యం, అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మండలాధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్,ఏఎంసీడైరెక్టర్‌ఆకుల రుద్రప్రసాద్ ఉన్నారు.

## కుంట్లంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ స్టేషన్ పరిధిలోని కుంట్లం గ్రామంలో గురువారం ఉదయం కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక ప్రజలు సహకరించాలని అన్నారు. అనంతరం గ్రామంలో సీసీ కెమెరాల ఉపయోగం గురించి స్థానికులకు వివరించి ముఖ్యంగా యువత మద్యం తాగి వాహనాలు నడపవద్దని,మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో బైకులు ఇవ్వవద్దని, గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదే విధంగా నిషేధిత పదార్థాలైన గుడుంబా,గుట్కాలను ప్రోత్సహించకూడదని, ఒకవేళ ఎవరైనా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత పెడదారులు పట్టకుండా బాగా చదువుకొని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ఐ అన్నారు. పోలీసు సిబ్బంది,స్థానికులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగినుల సంక్షేమం కోసం కృషి



**ప్రజాపక్షం/హనుమకొండ :** మహిళా ఉద్యోగినుల సంక్షేమం ప్రభుత్వం కోసం కృషి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సతీమణి నీలిమ రాజేందర్ రెడ్డి అన్నారు. టీఎన్‌జీఓస్ యూనియన్ అద్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీఎన్‌జీఓస్ భవన్‌లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా ముఖ్య అతిథులుగా నీలిమ నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు కుటుంబం, ఉద్యోగాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్నారంటూ వారికి అభినందనలు తెలిపారు.వారు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు.మహిళా ఉద్యోగినులు సంక్షేమం కొరకు పచ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. మహిళా ఉద్యోగులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అద్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగినులకు విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ ఎదురైనా టిఎన్‌జీఓస్ యూనియన్ దృష్టికి తీసుకు వస్తే యూనియన్ పెద్దన్న పాత్ర పోషిస్తూ వారిని కంటికి రెప్పలా కాపడుకుంటామని పేర్కొన్నారు. నీలిమ నాయిని రాజేందర్‌రెడ్డిని ఉద్యోగ సంఘాల నేతలుసన్మానించారు. మహిళా ఉద్యోగులు అందరికీ ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులు తమ ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, మహిళా వింగ్ కన్వీనర్ రాజ్యలక్ష్మి ,అసోసియేట్ అద్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్, మహిళా ఉద్యోగులు పావని, రజిత, యమున, శ్రీలత, కల్పన,శ్రీవాణి,విజయలక్ష్మి , నాగరాణి, రేణుకా, శృతి, సుదమని,లక్ష్మి ,మంజుల,గ్రేస్,రాజమౌళి, సురేష్, రామ్‌ప్రసాద్,సలీం,శ్రీనివాస్,గోపి కిషోర్,భరత్,రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వి, సాయి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ఎత్తివేత

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వరంగల్,ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోడ్‌ను ఎత్తివేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. దీనితో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కింద ఉన్న ఆంక్షలను ఎత్తివేసినట్లు వెల్లడించారు. జనవరి 29 నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా గురువారం ఎత్తివేశారు.

## నేడు అరసం ఆధ్వర్యంలో పుస్తక పరిచయ సభ

**ప్రజాపక్షం/కేయూక్యాంపస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేడు అరసం ఆధ్వర్యంలో పుస్తక పరిచయ సభ,కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బూర బిక్షపతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ తెలిపారు.హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ బియిడి కళాశాలలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, విశిష్ట అతిథులుగా బియిడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ హై, అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

## 16న సిఎం రేవంత్ పర్యటన

**ప్రజాపక్షం /వేలేరు :** ఈనెల 16 న రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనకు విచ్చేస్తున్న సంధర్భంగా బారీభహిరంగ సభను విజయవంతం చేయాలని వేలేరు కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్ పార్టీ కార్యకర్తలకు ఒకప్రకటనలో పిలునిచ్చారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయుటకు వస్తున్న సంధర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో రెండు రోజులు మండల సమన్వయ కమిటీ సభ్యులు కేసిరెడ్డి,విజయపురి మల్లికార్జున్,మురావత్ లక్ష్మణ్ నాయక్, బిల్ల యాదగిరి,గోదల రాజిరెడ్డి,గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి, జోడుముంతల సంపత్,మిల్‌కూరి మధుసూధన్, మాలోతు రాంచందర్ ఆద్వర్యంలో 7,8 తేదీలలో కమిటీ సమావేశాలను నిర్వహించడం జరుగుతోంది కనుక కార్యక్రమాలకు వివిధగ్రామాల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు,మాజీసర్పంచ్‌లు,మాజీఎంపిటీసిలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు, మహిళా విభాగం,యూత్ విభాగం,సోషల్ మీడియా,పిఎసిఎస్ డైరెక్టర్స్,ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొనాలన్నారు.

## నూతన దంపతులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని మల్లంపల్లి, బమ్మెర, శాతాపురం గ్రామాలకు చెందిన పలువురు వివాహ వేడుకలకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. మల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి శ్రీపాల్‌రెడ్డిల కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు నర్సిరెడ్డి కుమార్తెల వివాహం వావిలాల ఫంక్షన్‌హాల్‌లో జరుగగా, మల్లంపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య మానుమరాలు వివాహం జనగామలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో, శాతాపురం గ్రామానికి చెందిన గాదారి ఎల్లయ్య కూతురు వివాహం మండల కేంద్రంలోని బొమ్మెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బత్తిని దేవయ్య కూతురు నవ్యరాజుల వివాహాలకు ఎర్రబెల్లి హాజరై ఆశీర్వదించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టి నాయకులు, కార్యకర్తలున్నారు.

## జనగామజిల్లాలో అఘోరి హల్‌చల్



**ప్రజాపక్షం/దేవరుప్పుల:** జనగామ జిల్లాలో అఘోరి హల్‌చల్ చేసింది. మండలంలోని గొల్లపల్లి వద్ద అఘోరి ఆగి భోజనం చేస్తుండగా అఘోరిని చూసేందుకు జనం ఎగబడ్డారు. దీంతో గొల్లపల్లి అఘోరి వద్దకు పోలీసులు చేరుకుని అక్కడి నుంచి వెళ్లిపోవాలని వారు కోరారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చౌడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టి నాయకులు కంచర్ల సంపత్, వాసర్ల సాగర్‌లు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టి నాయకులు, గ్రామ పార్టి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వేడిని తగ్గించడానికి మొక్కలు నాటడమే పరిష్కారం

**ప్రజాపక్షం/పటాన్ చెరు :** వేడిమిని తగించడానికి చెట్లు నాటడమే పరిష్కారమని గీతం సిసోజియంలో ఐఐటి ప్రొపెసర్ సుబ్రహ్మణ్యం సూచించారు. ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్ 2100 నాటికి 2.4 డిగ్రీల సెల్సియస్లు పెరుగుతాయని అంచనా ఉందన్నారు. ఈ అసాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరు తమకు వీలయినంతగా చెట్లు నాటడం ఒక్కటే పరిష్కారమని ఐఐటి హైదరాబాద్లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొపెసర్ సుబ్రహ్మణ్యం చల్లపల్లి సూచించారు. గీతం స్కూల్ ఆప్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం శక్తి ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దులు అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు సింపోజియంలో ఆయన ప్రధాన వక్త గా పాల్గొన్నారు. స్కాలర్ సైంటిఫిక్ సహ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శక్తి ఔషద రంగాలలోని ప్రముఖులను ఆహ్వానించి ఈ కీలక రంగాలలో తాజా పురోగతులు ,సవాళ్లపై లోతైన అవగాహనతో కూడిన చర్యలకు వేదికగా నిలిచింది. స్థిరమైన ఇందన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబుతూ గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ ఇందనాలతో హైడ్రోజన్ ను అనుసాందానించడం యొక్క సాధాసాద్యాల గురించి ప్రొపెసర్ చల్లపల్లి క్లిష్టమైన ప్రశ్నలను లేవనేత్తరు, శిలాజా ఇందనాలపై ఆదారపడటాన్ని తగ్గించడానికి సహజ వాయువు ఇదనాలతో హైడ్రోజన్ను కలవడం యొక్క తక్షణ అన్వేషణకు ఆయన మద్దతు ఇచ్చారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఏపిఐ పరిశోధన అభివృద్ది రసాయన శాస్త్ర అదిపతి ఉపాద్యక్షుడు డాక్టర్ రాజేశ్వర్ బండిచర్ ఈ సందర్భంగా ఫార్మా అవిష్కరణలపై కీలకోపన్యాసం చేస్తూ ఔషధ రంగంలో ఆవిష్కరణల పరివర్తన పాత్రను వివరించారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం అందుబాటును విస్తరించడం లక్ష్యంగా జెనరిక్ ఔషదాల వాడకం పెరగాలన్నారు. ప్రపంచ ఆరోగ్య పరిశ్రమ వేగంగా అభివృద్ది చెందుతొందని మన దేశం కూడా అందులో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రస్తుత పరిమాణం ప్రకారం మనది మూడవ అతిపెద్ద ఔషద మార్కెట్ అన్నారు. ప్రపంచంలోని ప్రతి ఐదవ జెనరిక్ ఔషధం భారత దేశంలో తయారైందేనని అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవసరమైన ఔషదాల అభ్యతకు మనదేశం గణనీయంగా దోహపడుతోందని డాక్టర్ రాజేశ్వర్ తెలిపారు. తొలుత సైన్స్ డిస్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ అతిథులను స్వాగితించగా పర్యావరణ శాస్త్ర ఆద్యాపకురాలు డాక్టర్ ఉమాదేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు . ఇంధనం ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి పరిశోదకులు పరిశ్రమ నిపుణులు చర్య తీసుకోవాలని సూచిస్తూ సీం పోజియం ముగిసింది.



## పత్తి కొనుగోళ్ల పై నైతిక బాధ్యత వహిస్తు పాలక వర్గంన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/హుస్నాబాద్:** మార్చి 6 హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోళ్ల పై జరిగిన అవకతవకలపై పాలక వర్గంను రద్దు చేసి ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని బిఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్రెడి డిమాండ్ చేశారు. గురువారం అయన హుస్నాబాద్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామన్న ప్రభుత్వం నేడు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గం ఏర్పాడి కనీసం ఏడాది కూడ కాక ముందే నాయకులే దళారులుగా మారి రైతులను దోచుకుంటే మరి రైతులకు న్యాయం చేసేది ఏవ్వరని ప్రశించారు. మంత్రి వెంటనే కలుగ జెసుకుని పాలక వర్గం రద్దు చేసి అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి పంచుకున్న డబ్బును రికవరీ చేయాలని

## నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం సమీపంలో గురువారం సెంట్ మదర్ మేరీ పాఠశాల నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రెవ డాక్టర్ ఉడుమల బాల డిడి ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అన్ని కుల మతాలకు అతీతంగా సెంట్ మదర్ మేరీ పాఠశాల నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ మేరీ పాఠశాల యాజమాన్యం జోసెఫ్ రెడ్డి, జయపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు రేవెల్లి నాగరాజు, కామిడి శ్రీనివాస్ రెడ్డి, పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వధించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మంగపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కొముురం సారయ్య తమ్ముడు కుమారుడు డాక్టర్ కొమరం మహేందర్ మధులిక వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లికొండ యాదగిరి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదయత్తుల్లా పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ఇల్లునే కార్యాలయంగా మార్చిందన్నారు. చాకలి ఐలమ్మ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి, గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, మావురం రాజు, గ్రామ రజక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



**ప్రజాపక్షం/సదాశివ పేట:** సదాశిపేట మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని డిప్యూటీ లేబర్ ఆఫీసర్ నీరజ అన్నారు. గురువారం రోజున బారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ లేబర్ ఆఫీసర్ విచ్చేసి ఆమె పై విధంగా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలు వంటింటి కుందేలుగా ఉండేవారు వారికి ఏలాంటి హక్కులు ఉండేవి కావు . సమాజంలో చిన్న చూపు చేసేవారు ఓటు హక్కు ఉండేది కాదు ఇలాంటి తరుణంలో అంతర్జాతీయ స్థాయిలో మహిళలు అన్ని రంగాలు వివక్షకు గురవుతున్నారని బావించి మన సత్తా ఏందో చూపించాలని మహిళలంతా ఏకమై తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటం జరిపారు. వారి పోరాట ఫలితంగానే ఈ రోజు మహిళలందరూ జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ప్రపంచ స్థాయిలో అన్ని రంగాల్లో పురుషులకు పోటీగా గీటుగా పనిచేస్తున్నారు. మహిళలు రాబోవు కాలంలో మరింత చైతన్య వంతమై మహిళ రిజర్వేషన్లు సాదించాలన్నారు. ఇంకా కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద , శ్రామిక మహిళ కార్యదర్శి అనసూయ యాదవ్, బికేఎంయు మహిళా విభాగం అద్యక్షురాలు బుజ్జమ్మ ,రజని పూలమ్మ, యాదమ్మ, తస్లీమ్,బిపాషా , రహిమని శంకరమ్మ, సత్యమ్మ, విజయలక్ష్మి , పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## అంజిరెడ్డి విజయం సిద్దిపేటలో సంబురాలు



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్,మెదక్,నిజమాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం పట్ల సిద్దిపేట జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు శంకర్ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని, టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్. రాష్ట్రకార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి రోజురోజుకు బలోపేతం అవుతుందనటానికి ఎంఎల్సి ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, కొమురయ్య విజయాలే నిదర్శనమన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, బలీయమైన శక్తిగా ప్రపంచాన్ని చాటేందుకు ప్రధానిమోదీ కార్యదీక్షుడై పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజావిశ్వాసాన్ని కోల్పోతున్నాయన్నారు. రాష్టంలో బిజెపి అధికారంలోకి రావటాన్ని ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఉమారెడ్డి,పద్మ. వినోద, రాధ, గుండ్ల జనార్దన్, తోడుపునురి వెంకటేశం, కెమ్మసారం సంతోష్, వెంకట్పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు గాజె రవి (45) వ్యవసాయం చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కొడుకు,కూతురు సంతానం ఇరువురు హైదరాబాద్లో చదువుతున్నారు.పిల్లల చదువుల ఫీజులు,వ్యసాయపెట్టుబడికి అప్పులు కావడంతో గత కొద్ది రోజులుగా అప్పులు ఎలా తీర్చాలని భాధపడుతూ మనస్థాపానికి గురై ఇంట్లో పురుగుల మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు 108 ఆంబులెన్సులో కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో డాక్టర్ పరిశీలించి మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి బార్య గాజె రేణుక ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

## రాచన్న స్వామిని దర్శించుకున్న ఎంపి సెట్విన్ చైర్మన్



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిదిలోని కోహీర్ మండలం బడంపేట్ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రాచన్న స్వామి జాతర మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం జహీరాబాద్ ఎంపి సురేష్ శెట్కార్, రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యస్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్ తదితరులు ఆలయాన్ని సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. శ్రీ రాచన్న స్వామి వారికి పాలాబిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శివరుద్రప్ప కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు హన్మంత్రావు, పాటిల్ పి.నర్సింహారెడ్డి, రామలింగారెడ్డి, బి.శ్రీనివాస్ రెడ్డి, కే నర్సింలు , మక్సూద్,ఆలయ ఉత్సవ కమిటీ అద్యక్షులు దయానంద్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ విద్యార్థులకు ఆప్రెంటీషిఫ్ మేళ

**ప్రజాపక్షం/హత్నూర:** సంగారెడ్డి జిల్లా పరిధిలో గల ప్రభుత్వ ,ప్రైవేటు ఐటిఐ లలో ఉత్తీర్ణులైన అన్ని ట్రేడ్ల అభ్యర్థులకు ఈ నెల 10న హత్నూర ఆర్ఐటిల ఆప్రెంటీషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మి గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిషిఫ్ మేళకు ఆసక్తి గలవారు wwwapprenticeshipomdia gov in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని బయోడేటా ఫారం తో పాటు సంబందిత విద్యార్తుల ధ్రువీకరణ పత్రాలు జతచేసి అప్రెంటిషిప్ మేలకు హాజరు కావాలన్నారు. వివిధ పరిశ్రమలో ట్రైనింగ్ చేయడానికి అవకాశం లబిస్తుందని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## త్రిశక్తి క్షేత్ర అభివృద్ధికి... తన వంతు సహకారం



ప్రజాపక్షం/గజ్వేల్: ప్రజ్ఞాపూర్ లోని త్రిశక్తి ఆలయ అభ్యున్నతికి తన వంతు సహకారం ఉంటుందని హైకోర్టు న్యాయవాది, నాచగిరి ట్రస్టు బోర్డ్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వాహకులకు తన వంతు విరాళంగా రూ.25 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గజ్వేల్ మున్సిపల్ ఆలయాలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రకృతికి ప్రతిరూపాలైన గ్రామ దేవతలను పూజిస్తే అంతా మంచే జరుగుతుందని తెలిపారు. ఆధ్యాత్మిక భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత దక్కుతుందని అన్నారు. కాగా మొదటగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, ఆలయ కమిటీ సభ్యులు కదుల్ల రామరాజు, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న శ్రీ కాల్లెట్ల మల్లికార్జునస్వామి జాతర

ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో. శ్రీ కల్లెట్ల.మల్లన్న జాతర ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి 13 వరకు నాలుగు రోజుల పాటు శ్రీ కాల్లెట్ల మల్లన్న జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 9న హోమం. గంగ కు వెళ్ళుట, 10న గంపల ఊరేగింపు, కొట్నం పెట్టుట, సాయంత్రం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం, గొలుసు తెంపుట, బోనాల ఊరేగింపు, 11న నాగవల్లి, బండి సిడి ఊరేగింపు, నిండు బండ్లు ఊరేగింపు, 12న ఒగ్గు కథలు, సాయంత్రం పాచి బండ్ల ఊరేగింపు, మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, వివిధ గ్రామాల ప్రజలు విచ్చేసి మల్లికార్జున స్వామి సన్నిధిలో పూజలు చేసుకోవాలని.నిర్వాహకులు తెలిపారు.

## ఇన్స్పైర్ అవార్డ్స్ కు సెయింట్ మేరీస్ విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/గజ్వేల్: జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాల స్థాయిలో ప్రతి ఏటా నిర్వహించే ఇన్స్పైర్ అవార్డ్స్ కు ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ ఎస్ఎస్సి, సీబీఎస్ఈ కి చెందిన నాలుగు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. విద్యార్థులు దాసరి అనిల్, బొమ్మల్ల స్నిగ్ధ, తాళ్ళ శ్రీహస్, మార్థ నందన్ తయారు చేసిన వ్యవసాయ రంగం, ప్రమాదాల రక్షణ ప్రాజెక్టులను జాతీయ స్థాయిలో ఎంపిక చేశారు. దీంతో తామకు ఎంతో గర్వకారణంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ గొపు ఇన్నా రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మరియు గైడ్ టీచర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ కాటరాయప్పు, విజయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## శివ్వంపేటలో బిజెపి నాయకుల సంబురాలు

ప్రజాపక్షం/శివ్వంపేట : బిజెపి పార్టీ టీచర్ ఎమ్మెల్సీ మాల్క కొమురయ్య, గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డిలు గెలువడంతో శివ్వంపేటలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొండల్‌రావు, మండలాధ్యక్షులు పెద్దపులి రవిల ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఈ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం మండలంలో పనిచేసిన బీజేపీ నాయకుల కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారాయణ గారి వినోద్‌కుమార్, అశోక్‌సాదుల, బల్మంపేట భాస్కర్, షాబర్తి గిరి, ప్రభు, సురేశ్, బానోత్ భాస్కర్, ఆంజనేయులుచారీ, సుధాకర్, నాగరాజు, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

# త్రిశక్తి క్షేత్రంలో... డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/గజ్వేల్: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో గురువారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహించగా, డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవీ దేవతల విగ్రహాల ప్రతిష్టతో గ్రామాల్లో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా భగవాన్ నామస్మరణతో మానసిక ప్రశాంతత దక్కుతుందని, తద్వారా ముక్తికి మార్గం లభిస్తుందని అన్నారు. గ్రామ దేవతల చల్లని చూపుతో ప్రజలు పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని, పాడి పంటలు సంవృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఏటా దేవీ దేవతలను సంతృప్తిపరిచేందుకు పండగ, ఉత్సవాలు నిర్వహించి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. కాగా మొదటగా వేద పండితులు రాజశేఖర శర్మ నేతృత్వంలో శ్రీ మహంకాళమ్మ, శ్రీ పెద్దమ్మ, శ్రీ నల్ల పోచమ్మ విగ్రహాలను ప్రతిష్టించడంతోపాటు ప్రాణ ప్రతిష్ట, నేత్రోన్మిలనం, మహానైవేద్యం, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు భక్తులను



కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో నాయకులు వూడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, సత్యం, ప్రభాకర్, రాజలింగం, రమేష్ గౌడ్, రాములు గౌడ్, కన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ లో బిజెపి నాయకుల సంబరాలు

ప్రజాపక్షం/మనోహరాబాద్: కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజాంబాద్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ టీచర్ ఎమ్మెల్సీగా మల్కా కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ గా అంజి రెడ్డి చిన్నమైల్ లు ఘన విజయం సాధించిన సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులంతా కలిసి బాణా సంచలు కాలుస్తూ, మిఠాయిలు పంచి పెదుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా భారతీయ జనతా పార్టీ వైపే ఉన్నారని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాషాయం జండా సత్తా చాటుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, మాజీ సర్పంచ్ లు నత్తి మల్లేష్ ముదిరాజ్, సంద బలయ్య యాదవ్, జిల్లా నాయకులు పోగాల అజయ్ కుమార్, కొల్తూరి నరేష్ గౌడ్, కుమ్మరి నాగరాజు, తలారి రమేష్ ముదిరాజ్, మండల నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, వీరబోయిన నాగేంద్ర ముదిరాజ్, సాయి కిరణ్ గౌడ్, నారం రాజు, మామిళ్ళ ప్రణయ్, ఎర్ర కృష్ణ, మింగేడి కిరణ్, ఏమ నాగరాజు, కర్రె కనకరాజు, చల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళ ఫారాలను తనిఖీ చేసిన పశు వైద్య సిబ్బంది

ప్రజాపక్షం/కౌడిపల్లి : రెండు వేలకు పైగా కోళ్ళు మృతి కథనానికి పశు వైద్య సిబ్బంది పాంపల్లి, సదాశివ పల్లి గ్రామాల్లోని కోళ్ల ఫారాలను తనిఖీ చేయడం జరిగింది. గురువారం రోజు సదాశివపల్లికి చెందిన కొప్పుల యాదమ్మ కు చెందిన కోళ్ల ఫామ్ లో కోళ్ల మృతి చెందిన విషయం తెలుసుకున్న వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య



సదాశివ పల్లికి వెళ్లి కోళ్ల ఫామ్ యజమానులతో మాట్లాడారు. కొప్పుల యాదమ్మ గతంలో స్నేహ కంపెనీకి సంబంధించిన కోళ్లను పెంచే వారు ఈ సారి వారు కోడి పిల్లలను ఇవ్వక పోవడంతో శ్రీ రామ కంపెనీ కి చెందిన కంపెనీవారి మాట్లాడి కోడిపిల్లలను తెప్పించారు. ఆ కంపెనీ వారు గత పది రోజులుగా దానను పంపిణీ చేయడం లేదని, గత ఆరు రోజు క్రితం అడగ వేరే చోటు నుంచి దాన ఇచ్చారు. అయిన అప్పటికే ఒకే రోజు కాకుండా రోజుకు 30.నుంచి40 వరకు కొన్ని కోళ్ల మరణించయని వారు తెలిపారు. అంతే కాని ఇతర రోగాల బారిన పడి మృతి చెందలేదు. కోళ్ల ఫారం రైతులు వెంటనే అసిస్టెంట్ చెన్నయ్య కు తెలిపారు.

## అరుదైన ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణితి తొలగింపు

ప్రజాపక్షం/గజ్వేల్: సిద్దిపేట జిల్లా లక్ష్మక్కపల్లి ఆర్విఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ తో బాధపడుతున్న ఓ రోగికి శస్త్ర చికిత్స చేసి కనతిని తొలగించిన సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు మాట్లాడారు. తమ ఆసుపత్రిలో ఇప్పటికే వివిధ రకాల చికిత్సలు నిర్వహిస్తుండగా, ఈ క్రమంలోనే గత ఏనిమిది నెలల క్రితం క్యాన్సర్ చికిత్సను సైతం ప్రారంభించామని స్పష్టం చేశారు. ఆంకాలజీ శస్త్ర చికిత్సలు, రేడియేషన్ థెరపి, కీమోథెరపి సేవలను అందుబాటులోకి తేగా, ఇందులో భాగంగానే హన్మకొండ జిల్లా నడికుడ మండలం, రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల సాంబ(65) కడుపు నొప్పితో బాధపడుతూ జంట నగరాలలో ప్రముఖ హాస్పిటల్స్ లో చికిత్స చేయించుకునే ప్రయత్నం చేసి చివరకు తమను సంప్రదించినట్లు చెప్పారు. అయితే వారికి ప్యాంక్రియాటిస్ క్యాన్సర్ తో కూడిన ఒక భారీ కనితిని గుర్తించగా, మా వైద్యుల బృందమైన జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎంఎస్ఎస్ కీర్తి, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు, అనేస్తీసియ వైద్యుడు వంశీ కిరణ్ లు కలసి10 గంటల కృషితో శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. రోగి సాంబయ్య కడుపులోని క్యాన్సర్ కనితిని తొలగించి ఆర్విఎం ఆసుపత్రి శస్త్ర చికిత్సలో మరో మైలు రాయి దాటిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఇంతటి అరుదైన చికిత్స నిర్వహించడంతో రోగులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వర బాబు మాట్లాడుతూ, కడుపులో చేసే అరుదైన ఈ శస్త్ర చికిత్సలో వైద్యుల బృందం కృషి ఎంతో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్విఎం ఆసుపత్రిలో అన్ని రకాల పరికరాలతో పాటు ఉత్తమ వైద్య బృందం, నర్సింగ్ కేర్ వల్లే చికిత్స విజయవంతంగా పూర్తయి రోగి సంపూర్ణ ఆరోగ్యంతో 12 రోజులలోనే డిస్చార్జ్ అవుతున్నట్లు తెలిపారు. జంట నగరాలలోని వివిధ ప్రముఖ ఆసుపత్రులలో సంప్రదించగా, రూ. 10 లక్షలు అవుతాయని పేర్కొనడంతో ఆర్విఎం ఆసుపత్రి వైద్యులను సంప్రదించి ఉచితంగా నయా పైసా ఖర్చు లేకుండా ఆపరేషన్ పూర్తి చేసినట్లు రోగి సాంబయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి జీవితాంతం రుణపడి ఉంటామని వారు పేర్కొంటూ కృతజ్ఞతలు చెబుతూ నిరుపేదలైన తమకు పునర్జన్మ కలిగించినట్లు సంతోషం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బోధన్ మల్లేష్ (65)బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి, దృష్టికి తీసుకెళ్లడంతో దయ హృదయంతో స్పందించి మృతిని దహన సంస్కారాలకై వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటినాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు, తాడెం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లిలో పిఎసిఎస్ చైర్మన్ ఆర్థికసాయం



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పు నూతన రామాగౌడ్ అకస్మాతుగా మృతిచెందారు. విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామరెడ్డి వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫియొద్దిన్, గొర్రె సత్యనారాయణరెడ్డి, ఎలకంటి వినోద్, ఉప్పునూతల దత్తుగౌడ్, తాల కృష్ణాగౌడ్, శివకుమార్‌గౌడ్, గడ్డం సతీశ్, మోహినొద్దిన్, గ్రామస్థులు ఉన్నారు.

## పుస్తె మెట్టెలు అందజేత

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం లింగోజిగూడ గ్రామానికి చెందిన దాసరి నర్సింలు రేణుకల కూతురు శివలక్ష్మి వివాహానిఇ బొంది శ్రీనివాస్‌గౌడ్, పెద్దపులి రవి సహకారంతో రఘువీరారెడ్డి పుస్తె మెట్టెలు అందజేశారు. ఇందులో భాగంగా దాసరి బుచ్చిబాలేష్, ఈరన్ రాజు, దాసరి ఎల్లం, దాసరి శివాజి తదితరులు ఉన్నారు.

# కొండగట్టులో 9 నుండి బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం ఆలయంలో జరిగే దోషాలు వాటి ప్రాయశ్చిత్తం, లోక కళ్యాణార్థం కొరకు త్రయాహ్నిక దీక్షచేత ఆలయంలో పవిత్రోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పవిత్ర ఉత్సవాలను ఈనెల 9వ తేదిన నుండి 12వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు అంకురార్పరణ, పుణ్యాహవాచనం,అఖండదీపస్థాపన, రెండవ రోజు తిరుమంజనం, ఆరాధన, పవిత్ర ఆహ్వానం పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విక్, యాగశాల స్థాపిత దేవతార్చన, అగ్ని ప్రతిష్ట హవనం, స్వామివారికి మహానివేదన,మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ, సాయంత్రం విష్ణు పారాయణం, హనుమన్ చాలీసా పారాయణం, మూడవ రోజు ఉపనిషత్తు పారాయణం, వేద పఠనం, మూల విరాట్టుకు పంచామృత అభిషేకం, సాయంత్రం లక్ష్మీ సహస్ర పారాయణ, హనుమాన్ చాలీసా, నాల్గవ రోజు స్వామి వారికి క్షీరాభిషేకం, సహస్ర నాగవల్లి, పట్టు వస్త్రాలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

**వాయిదా పడిన టెండర్ల నిర్వహణ:** కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరిధిలో ఐదు సప్లయ్ టెండర్స్‌కు బుధవారం బహిరంగ వేలం , షీల్డ్ కవర్ టెండర్ నిర్వహించినట్లు ఆలయ ఇవో తెలిపారు. ఆలయానికి కూరగాయలు, పాలు, పెరుగు, స్టేషనరి, సానిటేషన్, పూలు, పండ్లు సప్లై చేసేందుకు గాను తక్కువ కొట్ చేసిన కొటెన్స్ స్వీకరించినట్లు ఇవో శ్రీకాంత్‌రావు తెలిపారు. గుట్ట కింద గల దేవస్థాన షాపింగ్ కాంప్లెక్స్‌లోని 54 షాపులకు వేలం పాట పడగా, రెండు దుకాణాలకు సరైన పాట రాలేనందున మరో రెండు షాపులకు ఎవరు ముందుకు రానందున వాటిని వాయిదా వేసామన్నారు. వేలం జరిగిన వాటి ద్వారా 11 లక్షల 61 వేల 980 ఆదాయం సమకూరినట్లు ఇవో పేర్కొన్నారు.

## నూతన వధూవరులకు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ ఆశీర్వాదం

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని వైదబండ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండలం మాజీ అధ్యక్షుడు బియ్యని శివకుమార్‌దేవకి దంపతుల కుమార్తె మధుప్రియసంతోష్ వివాహం గురువారం జరిపించగా ముఖ్య అతిథులుగా మంత్రి జిల్లా శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపిపై ప్రజల విశ్వాసం

### మార్చి 8న ర్యాలీని విజయవంతం చేయండి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల రమేష్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కాంగ్రెస్ బూటకపు హామీలతో విసుగు చెందిన ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, మోడీ ప్రభుత్వ పాలనపై వి శ్వాసంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల రమేష్ పేర్కొ న్నారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బిజెపి గెలవడం తో తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపూర్ కేం ద్రంలో టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకు న్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రజలకిచ్చిన హామీలు నెరవేరడం లేదని ఆరోపించారు. నిరుద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. శాసన మండలిలో ప్రశ్నించే వ్యవస్థను పంపిస్తున్నందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తాను చాటాలని కోరారు. ఉత్తర తెలంగాణ పరిధిలో రెండు ఎమ్మెల్సీలను గెలుచుకుని ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ఎదిగామని, అందుకే కార్యకర్తల సత్తా ను ప్రభుత్వానికి తెలిసేలా మార్చి 8న కరీంనగర్‌లో నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, దళిత మోర్చా అధ్యక్షుడు ఎల్కపల్లి స్వామి, గడ్డం అరుణ్, ఉప్పులేటి జీవన్, కానుగంటి మధుకర్ రెడ్డి, కామెర వెంకటేష్, రామిడి మహేందర్ రెడ్డి, కసాడి సంపత్, సిరిసిల్ల నర్సయ్య, రేగూరి సుగుణాకర్, బండి స్వామి, బూరుగు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మహేష్,తదితరులున్నారు.

## ఇంటర్ ద్వితీయ పరీక్ష ప్రశాంతం

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్ః** జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (49 00) మంది హాజరు కావాల్సి ఉండగా, (47 96)మంది హాజరు కాగా,(104) మం ది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.87 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# మహిళలకు ఆటల పోటీలు



**ప్రజాపక్షం/రామగిరి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సభ్యులకు, కాలనీ మహిళలకు గురువారం నాడు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని యోగా కేంద్రం నందు నిర్వహించిన క్విజ్ మరియు ఆటల పోటీలను రామగుండం3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాలలో మహిళలను ప్రోత్సహించడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాలు నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి ప్రీతి, సేవా కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, నిర్వాహకులు మహేందర్, సుధాకర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన డేగ నరేష్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు గురువారం మృతునీ చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, గొర్రె నరేష్ యాదవ్ పాల్గొన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు




జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సిజెరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణీ, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో ఈరోజు సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రామం, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇప్పటికీ దొరకని పులి ఆచూకీ

**ప్రజాపక్షం/ముత్తారం:**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం, అడవి శ్రీరాంపూర్ గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామంలో పులి సంచరిస్తున్నట్లు పులి అడుగులను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు మండల అధికారులను అప్రమత్తంగా ఉండాలంటూ సూచనలు చేస్తున్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, లక్కారం గ్రామాలతో పాటు తదితరు గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువుల కాపరులు, రైతులు ఒంటరిగా పోలాల వద్దకు వెళ్లవద్దని డిఎఫ్ఓ సిహెచ్ శివయ్య తెలిపారు. ఈయన వెంట సెక్షన్ ఆఫీసర్ నర్సయ్య, ఉన్నారు.

## విద్యార్థినిలకు నోటు బుక్కులు,పెన్నులు అందజేత



**ప్రజాపక్షం/రామగిరి :** ప్రముఖ అర్చకులు సముద్రాల విజయసారథి దంపతులు విద్యార్థిని విద్యార్థులకు గురువారం పెన్నులు మరియు నోట్బుక్లను అందజేశారు.రామగిరి మండలం పన్నూరులో నూతన భవనంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలోని సుమారు 205 మంది పేద విద్యార్థినిలు చదువుచున్నారు. ఈమధ్య సందర్శించిన భద్రకాళి ఆలయ అర్చకులు డాక్టర్ సముద్రాల విజ య సారథి మాధవి దంపతులు విద్యార్థులందరు మంచి జ్ఞానం సంపాదించి పరీక్షల్లో అత్యుత్తమ గ్రేడులు సాధిం చి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షిస్తు సెంటినరీ కాలనీలోని భద్రకాళి ఆలయంలో పూజ చేసిన బుక్కులు, పెన్నులను, అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన స్వీటు అందజేశారు. ప్రతి విద్యార్థికి హైస్కూల్ దశలో నేర్చుకున్న క్రమశిక్షణతో ఉన్నత స్థాయిలో నిలపెడుతుందని,అమ్మవారి ఆశీస్సులతో అందరు ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా అందరిని దీవించుతూ నోటుబుక్కులు, పెన్నులు, స్వీటు అందజేశారు. పాఠశాల ఇన్చార్జి మంజుల మాట్లాడుతూ పిల్లలకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చి వారిలో చదువుపై మరింత శ్రద్ధ కలిగేలా కార్యక్రమం నిర్వహించినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాన రహదారి గుంతలను పూడ్చిన లైవ్ నరేష్ నాయక్

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరా వుపేట మండలంలోని నిమ్మ పల్లి దేవుని తండా నుండి ఆజ్మీర తండా వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయం అయి ఆర్అండ్‌బి అధికారులు పట్టించుకోకపో వడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. ఇది గమనించిన లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ ట్రాక్టర్ల సాయంతో మట్టిని పోయించి గుంతల మయమైన రోడ్డును చదును చేయించాడు. దీని పట్ల వాహనదారులు నరేష్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు ప్రత్యేక చొరవ చూపి మిగిలిన డబుల్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కిషన్ నాయక్, మోహన్ నాయక్, అమృత్ లాల్, సంతోష్ నాయక్, బిక్కు నాయక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది చర్ల ఆనంద్ కుమార్ మృతి పట్ల బార్ అసోసియేషన్ సంతాపం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ బార్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ న్యాయవాది చర్ల ఆనంద్ కుమార్ మృతి పట్ల గురువారం బార్ అసోసియేషన్ హాల్లో ఆయన చిత్రపటానికి తోటి న్యాయవాదులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామానికి చెందిన చర్ల ఆనంద్ కుమార్ 1960 లో జన్మించి, 2006లో న్యాయవాద పట్టా చేపట్టి, ఎంతోమంది కక్షిదారులకు న్యాయ సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీలు పుప్పాల భాను కృష్ణ, బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.

## మహాసభ కరపత్రాలు ఆవిష్కరణ




**ప్రజాపక్షం/శంకరపట్నం :** శంకరపట్నం మ డలం కేశవపట్నంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం మూడో మహాసభ కరపత్రాలను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ నెల 16న నిర్వ హించే మహాసభలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంక టరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గన్నవరం రమేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్యలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు నిర్వహించే మహాసభలకు కార్మికులు హాజరుకావాలని కోరా రు. నిర్మాణ రంగంలో సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఎఐటి యుసి చేపట్టిన పోరాటాల ఫలితంగా 1996లో కార్మిక సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల కూలీ డబ్బులను దళారీలు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కార్మికులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నం సదానందం, లక్ష్మ ణ్, కాజా పాషా, శ్రీహరి, రాజయ్య తదితరులున్నారు.

## పాడిపంటలతో బేతిగల్ గ్రామం విరసిల్లాలి

బొ(ద్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రణవ్ బాబు



**ప్రజాపక్షం/వీణవంకః** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి, మహాలక్ష్మి, బొ(ద్రాయి సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాప కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ పాల్గొనగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వల్ల సందడిగా ఉందన్నారు. కమిటీ సభ్యులను అభినందిస్తూ తనవంతు సహకారాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, వీణవంక మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ డి జిల్లాధ్యక్షుడిగా ఆనంద్ బాబు నియామకం




**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** తెలంగాణా రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ వాసంపల్లి ఆనంద్ బాబు నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నియామక పత్రం అందించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్(డి) పార్టీని బలోపేతం చేయడం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని అనుబంధ కమిటీలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, కొత్తగా ఆవిర్భవించిన రాజకీయ పార్టీని ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు దొంగహామీలు ఇచ్చి గద్దెనెక్కి హామీలు అమలు చేయలేక ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. హామీల అమలు కోసం ప్రజల పక్షాన ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేష్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లా విద్యార్థి విభాగం ఇంచార్జి ఎదురు నర్సింగ్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని విస్మరిస్తున్న పార్టీలకు బుద్ది చెప్పాలి

బీజెపి సీనియర్ నేత డాక్టర్ రఘు చిట్నేని




**ప్రజాపక్షం/కోరుట్ల :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ప్రజాసంక్షేమాన్ని విస్మరిస్తున్న పార్టీలకు ప్రజలే త్వరలో తగిన బుద్ధి చెబుతారని బీజెపి సీనియర్ నేత నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆది నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అప్పటి కాంగ్రెస్ ప్రతినిధులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆశించిన మేరకు పాలన అందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమమైన మల్లాపూర్ మండలం ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోకుండా గాలికి వదిలేశాయని పేర్కొన్నారు. సుమారు వేలాదిమంది కార్మిక, కర్షక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నేతృత్వంలో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అసలైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు.

## ముత్యంపేట్‌షుగర్ ఫ్యాక్టరినీ తెరిపించాలి

నవోదయ పాఠశాలలకు భూములు కేటాయించాలని

బీజెపి ఆధ్వర్యంలో మహాధర్నా



**ప్రజాపక్షం/కోరుట్ల :** ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. యాదగిరి బాబు సూచన మేరకు భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరినీ తెరిపించాలని, నవోదయ పాఠశాలకు భూమిని కేటాయించాలని కోరుతూ బీజెపి నాయకులు మహధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు రఘు , జిల్లా అధికారి ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాసన్, వోబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేంధర్‌రెడ్డి మాట్లాడుతూ మూతబడిన షుగర్ ఫ్యాక్టరినీ తెరిపించాలని, వాటి భూములను అన్యాక్రాంతం చేయకూడదని, కేంద్ర నవోదయ విశ్వ విద్యాలయానికి వెంటనే భూములు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వాన్ని వెంటనే గద్దెదించాలని, రైతు వ్యతిరేక విధానాలు నశించాలని, బీసీ కులాల రిజర్వేషన్లో అన్యమతస్థులనే చేర్చకూడదని అన్నారు. ఎన్నికల సమయంలో సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నేరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ గుటుంక సదాశివ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, జిల్లా నాయకులు తిరుమల వాసు, కస్తూరి లక్ష్మీ నారాయణ, దోనికెలా నవీన్, పట్టణప్రధాన కార్యదర్శులు ఇట్యాల నవీన్‌కుమార్, చెట్లపెల్లి సాగర్, మాజీ కౌన్సిలర్లు మడవేని నరేష్, పెండెం గణేష్, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్‌రావు, ఉరుమండ్ల చరణ్, కోరుట్ల పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షులు ఎలాల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్ర రాజేంధర్, రైతులు వివిధ మండలాల అధ్యక్షులు కార్యవర్గం అన్ని మోర్చాల సంఘాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్‌లో డిహెచ్‌పిఎస్ నూతన కమిటీ నియామకం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో గురువారం దళిత హక్కుల పోరాట సమితి నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రాళ్ల భూమేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ నూతన అధ్యక్షులు మోదుంపల్లి రాజు , ప్రధా న కార్యదర్శిగా మచ్చ అంజయ్య, ఉపాధ్యక్షులుగా మోదుంపల్లి లక్ష్మ ణ్, ఎండపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గా మహంకాళి కిరణ్, మోదం పల్లి నరసయ్య, కోశాధికారిగా ఆరెల్లి కనకయ్యలు ఎన్నికయ్యారు.భూమేశ్వర్ మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగ హక్కులు నేటికీ అందని ద్రాక్ష లాగానే మిగిలాయన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా దళితులపై అణిచివేతలు,మహిళలపై అత్యాచారాలు, హత్యలు, కులవివక్షత, అంటరానితనం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శనిగరపు ప్రవీణ్,మోదుంపల్లి మల్లయ్య,మల్లారపు నరసయ్య,ఆరేపల్లి మల్లయ్య, ఆరేపల్లి రాజయ్య, మోదుంపల్లి అంజయ్య, దీకొండ రాములు, మల్లారపు చిన్న నరసయ్య, మోదుంపల్లి నరసయ్య,మోదుంపల్లి అంజయ్య,మల్లారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం** క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిడిఒ సురేష్ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును ప్రారంభించి మాట్లాడారు. టీబీవల్ల కలిగే పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ప్రతి విఒ అధ్యక్షులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టీబీ మహమ్మారిని అంతం చేయడానికి కృషి చేయాలని సూచిం చారు. క్షయవ్యాధికి లింగ వివక్ష ఉండదని, ఎవరికైనా సోకుతుందన్నారు. టీబీపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవ సరం అందరిపై ఉందన్నారు.కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్‌రావు, ఐకెపి ఎపిఎం పద్మ, తిరుపతి, రాధిక తో పాటు వివిధ గ్రామాలవివో అధ్యక్షులు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన ఎఐటీయుసి నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ దీటి బాలరాజు మేన కోడలు వివాహం గురువారం రోజు హైదరాబాద్ లోని నాగోల్ వద్ద ఉన్న మినీ శిల్పారామం లో జరుగు తున్న సందర్భంగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్య దర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మి నారాయణ, జిడికె వన్ ఇంక్లైన్ పిట్ సెక్ర టరీ మానాల శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా నూతన వధూవరులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## నేషనల్ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- ఐటిఐ ప్రిన్సిపాల్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐలలో ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు 10వ తేదీ సోమవారం ఉద యం 09.30 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ నం దు ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మేళాకు తోషి బా,ఎల్&టి, జాన్సన్‌లిఫ్ట్స్ ఇండియా ,టాటా ఏరోస్పే స్, వరుణ్ మోటార్స్, ఆదర్శ మోటార్స్. రాణే ఇంజిన్ వాల్వ్, ఐటిసి టెక్నాల జీస్ హైదరాబాద్, కరీంనగర్ నుండి వివిధ కంపెనీలు వస్తు న్నా యని, ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటీస్‌షిప్ వెబ్‌సైట్ https://www.apprenticeshipindia.gov.in/ నందు రిజిస్టర్ చేసుకుని సరియైన ధృవ పత్రాలతో (ఎస్ఎస్‌సి,ఐటి ఐ, బయోడేటా, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు, ఇతర ధృవ పత్రాలతో) పెద్దపల్లి ప్రభు కార్జున స్వామి , ట్రైనింగ్ ఆఫీసర్ & అప్రెంటీస్‌షిప్ అడ్వైసర్ సెల్‌నెం.9989616132,జి.శ్రీనివాస్,ట్రైనింగ్ ఆఫీసర్, 9703113881 లను సంప్రదించాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నిశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మి పూర్ గ్రామానికి చెందిన గుడ్ల కళావతి రాజయ్య కూతురు సౌమ్య వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గొల్లపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సంగెం తిరుపతి,ఉపాధ్యక్షులు గడప రవి ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,చిర్ర గంగాధర్ ,ఎనగందుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.